ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 29 జూన్, 2025 | పేజీలు : 08

## ఆర్ట్స్ కళాశాలలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లోని ఎంబీఏ విభాగం ప్రాంగణంలో శనివారం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఈవి శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మగ్ధుంపూర్ రోడ్డుకు...మోక్షమెప్పుడో..?

### అధ్వానంగా రోడ్డు..ప్రయాణం నరకం.!
### పల్లె ప్రజల కష్టాలు ఇప్పట్లో తీరేనా..?
### అవస్థలు పడుతున్న గ్రామ ప్రజలు

**ప్రజాపక్షం/మెదక్‌ప్రతినిధి:** ఎన్ని ప్రభుత్వాలు మారినా... ఎంత మంది పాలకులు మారినా.. ఎం లాభం..? మా ఊరి రోడ్డు బాగలేక.. 11 ఏండ్లు ఐతుంది..చెబితే సిగ్గు బోయే... లేదంటే ప్రాణం పోయే పరిస్థితి మాది. ఆపదొచ్చి మెదక్ పోదామంటే, ఏ గుంతల పడి కాలు,చేతులు..ఇరుగుతాయో తెలియదు. ఆడవాళ్ళను, పిల్లలను ఊళ్లో నుంచి బయటకు తీసుకుపోవాలంటే అనేక తిప్పలు ఐతుంది. నరకం కనిపిస్తుంది. కండ్లకు దుఃఖం వస్తుంది. ఇది మెదక్ మండలం ముగ్ధుంపూర్ ప్రజల ఆవేదన, గ్రామానికి వెళ్లేందుకు అధ్వానంగా రోడ్డు ఉండడంతో నరకయాతన, అవస్థలు పడుతున్న స్థానికులు, మగ్ధుంపూర్ రోడ్డుపై ప్రత్యేక కథనం. మెదక్ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ముగ్ధుంపూర్ రోడ్డుకు మోక్షం ఎప్పుడు కలుగుతుందో..పల్లె కష్టాలు ఇప్పట్లో తీరేనా అంటూ గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు గుంతలమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మెదక్ పట్టణం నవాబుపేట్ నుంచి ముగ్ధుంపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు దాదాపు 3 కిలో మీటర్ల మేర అధ్వానంగా మారింది. రోడ్డు ఆధ్యంతం పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహన చోదకుల సహనాన్ని పరీక్షిస్తోంది. ఈ రోడ్డుపై ప్రయాణం సాగిస్తే ఒళ్లు హూనమవ్వడమే కాదు. వాహనాలు తుక్కు తుక్కు అయ్యి మరమ్మతులకు గురవుతాయని ప్రయాణికులు వాపోతున్నారు. ఎంత జాగ్రత్తగా బండి నడిపినా గోతుల్లో పడి ప్రమాదాలు తప్పడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు బాగోలేక స్కూల్ పిల్లలకు, మహిళలకు, రైతులు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. ఈ రోడ్డు మార్గాన ఎక్కువగా ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లు తదితర వాహనాల్లో మెదక్ పట్టణానికి రాకపోకలు సాగిస్తుంటారు. ఎక్కువగా రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చి వెళుతుంటారు.అయితే ఈ రోడ్డుకంకర తేలిపోయి గుంతలమయమ వడంతో ప్రయాణం సాగించాలంటే అవస్థలు పడుతున్నట్లు వాహన చోదకులు వాపోతున్నారు. రాత్రి వేళల్లో అయితే గుంతలు కనిపించక వాహనాలు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నట్లు చెబుతున్నారు. కూలి పనులు చేసుకుని బతికే మాకు ఆసుపత్రి బిల్లులు చెల్లించడం పెను భారంగా మారిందని ఆవేదన చెందుతున్నారు. అసలే అంతంత మాత్రంగా ఉన్న ఈ రోడ్డు కురిసిన వర్షాలకు మరింత అధ్వానంగా తయారైంది. దీంతో రోడ్డుపై ఉన్నా గుంతలలో వర్షం నీరు చేరడంతో గుంతలు కనిపించక ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. అది గమనించిన స్థానికులు పాలక వర్గం లేనందున గ్రామంలో చందాలు వసూలు చేసి కూలీలతో గుంతలలో నీళ్లను తొలగించినట్లు చెప్పారు. ఏండ్లుగా పాలకులు మారుతున్నారే తప్ప గ్రామానికి సంబంధించి రోడ్డు విషయంలో ఎవ్వరూ సరిగ్గా పట్టించుకోవడంలేదని విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపి మగ్ధుంపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డుకు మోక్షం కలిగించాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రభుత్వం నిధులు మంజూరు**
**రోడ్డు టెండర్ ప్రక్రియలో ఉంది**
**నర్సింలు, పిఆర్ ఈఈ,మెదక్**

మెదక్ పట్టణం నవాబుపేట నుంచి మగ్ధుంపూర్ గ్రామానికి వెళ్లే 3 కిలోమీటర్ల మేర రోడ్డుకు ఎంఆర్ఆర్ నిధుల నుంచి 1.72 లక్షల రూపాయల నిధులను జనవరి నెలలో ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే రోడ్డు పనులు చేపట్టేందుకు టెండర్ ప్రక్రియలో ఉంది. టెండర్లు పూర్తి అయిన వెంటనే రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభిస్తాం.




## మెడికల్ కళాశాల తరగతుల
# నిర్వహణకు తగిన ఏర్పాట్లు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** మెడికల్ కళాశాల తరగతుల నిర్వహణకు తగిన ఏర్పాట్లుచేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యకుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ సర్వే సంగీత సత్యనారాయణ అన్నారు. శనివారం జాతీయ మెడికల్ కమిషన్ మార్గదర్శకాల మేరకు జిల్లాకు విచ్చేసిన వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ సర్వే సంగీత ఎంసీహెచ్‌లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌లతో కలిసి సంబంధిత వైద్య, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య సేవలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టి మెడికల్ కళాశాల తరగతులను నిర్వహించాలన్నారు. అనంతరం మెడికల్ కళాశాలను సందర్శించి మ్యాపును పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల నోడల్ అధికారి మోహన్ దాస్, మెడికల్ ప్రిన్సిపల్ గోపాల్‌రావు, జిల్లా వైద్యాధికారి మల్లిఖార్జునరావు, ఇంజనీరింగ్ అధికారులు ప్రసాద్, శ్రీధర్‌రెడ్డి, డీఈలు రాజేందర్, రాజశేఖర్, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలను
# సందర్శించిన కలెక్టర్

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలం లోని బండ్లగూడెం గ్రామంలోని గల కస్తూర్బా గాంధీ పాఠశాలను, హాస్టల్ ను జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సందర్శించారు. పాఠశాలలోని, మూత్రశాలలను, వంటగది వంటశాలను వంటశాల పదార్థాల, భద్రపరిచే గదిని వారు వీక్షించారు. విద్యార్థులకు పాఠశాల దుస్తులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు, పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, అందరికీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు అన్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో, ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవీందర్, మండల పంచాయతీ అధికారి రఘురామకృష్ణ, మండల నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సంతోషిమాత, కస్తూర్బా గాంధీ, ప్రిన్సిపల్, ఎల్ అన్నపూర్ణ,, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.



# మూతపడ్డ హాస్టళ్ల ఆ దిశలోనే ప్రభుత్వ కళాశాల, ఆదర్శ పాఠశాలలు



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం లోని ఎస్సి హాస్టల్ బీసీ హాస్టల్ నిత్యం విద్యార్థులతో కళకాలా అడేవి ఈ హాస్టలల్లో విద్యార్థులు లేక గత రెండు సంవత్సరాలుగా మూతపడి బూతు బంగ్లాలను తలపిస్తున్నాయి. అసాంఘిక కార్యక్రమాలకు నేలవుగా ఉన్నాయి, లక్షలు వేచ్చించి నిర్మించిన ఈ భవనాలలో ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు చొరవ చూపి వేరే ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయిస్తే స్థలము ఆక్రమణకు గురికాకుండా, భవనాలు శిధిలం కాకుండా ఉంటాయి. మండల కేంద్రం లోని చల్లా గోదాం దగ్గర ఏసీ హాస్టల్ అలాగే రైల్వే ట్రాక్ పక్కన ఎరుకలు వాడ, దగ్గర బీసీ హాస్టల్ ఉంది. ఈ రెండు విద్యార్థులు లేక మూతపడ్డాయి. అలాగే ఎంపీడీవో కార్యాలయం అవతల ఊరి చివర నిర్మించిన జూనియర్ కళాశాల పరిస్థితి కూడా అలాగే ఉంది గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్య తగ్గడంతో పాఠశాలలోని సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రాధేయ పడుతున్నారు. వారి పరిస్థితి ఓట్ల కోసం నేతలు ప్రాధేయపడినట్టుగా కనిపిస్తున్నది. ఆదర్శ పాఠశాల కూడా ఇదే పరిస్థితిలో ఉంది అన్ని వసతులు అన్ని సౌకర్యాలు 100కు 100 కల్పించిన ప్రభుత్వం కానీ విద్యార్థులు రాక ఆదర్శ పాఠశాల లో కూడా ఇదే పరిస్థితి దాపురించింది. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం ఎస్సీ హాస్టల్ బీసీ హాస్టల్ ల నిర్మాణం కోసం భూ సేకరణ చేసి లక్షల రూపాయలు వెచ్చించి పక్క భవనాలు నిర్మించారు. కానీ నేడు విద్యార్థులు లేక మూత పడిపోయిన హాస్టల్లు ప్రతి సంవత్సరం ప్రభుత్వాలు ఏన్ని మారినా డీఎస్సీలు ప్రకటిస్తూ ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేస్తున్నారు. ఇది రాజకీయ కోణంలో చేస్తున్నారా.. ? లేక ఇతర కారణంగా చేస్తున్నారో అర్థం కావట్లేదు. నేతలకు, పార్టీలకు, ఈ పరిస్థితి పొంచి ఉంది. మండల స్థాయి అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తున్న ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు. జిల్లా స్థాయిలోనే వీరికి సహకరిస్తున్న ఉన్నతాధికారులని ఒక ఆరోపణ వినిపిస్తున్నది.

## జైన రమేష్‌కు డాక్టరేట్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ పట్టణానికి చెందిన జైన రమేష్‌కు గౌరవ డాక్టరేట్‌కు ఎంపికయ్యారు. స్వచ్చంద సేవ సంస్థల్లో పాల్గొన్ని సేవలందించినందుకు గాను గుడ్ న్యూస్, డే స్పింగ్ థియలాజికల్ యూనివర్సిటీ నూయార్క్ టెక్సాస్ యుఎస్ఎ అనుబంధ సంస్థ అయినా గాడ్ సన్ హోలీ థియలాజికల్ యూనివర్సిటీ రమేష్‌కు డాక్టరేట్‌ను ప్రకటించింది. వివిధ ప్రాంతాల్లో ఉచిత ఆరోగ్య శిభిరాలు, లయన్స్ క్లబ్, ఆర్యవైశ్య మహాసభలో రమేష్ పాల్గొని తన సేవల్ని అందించారు. ఆగస్టు 8న ఆయన గౌరవ డాక్టరేట్‌ను అందుకోనున్నారు.

## గ్రామాలలో కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో కలిసి పనిచేసేలా కార్యచరణ రూపొందించుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝూన్సిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో పాలకుర్తి, కొడకండ్ల మండలాల ఎంపీటీసీ క్లస్టర్, గ్రామ కో ఆర్డినేటర్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె హాజరై మాట్లాడుతూ గ్రామాలలో పార్టీ బలపడాలంటే గ్రామస్థాయిలో పనిచేసే కార్యకర్తల నిబద్ధత అత్యంత కీలకమన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. కార్యకర్తలు ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పార్టీ వేదికగా తీసుకెళ్లే విధంగా తమ బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ఆయా మండలాల అధ్యక్షులు కుమారస్వామి, సురేష్ నాయక్, నాయకులు రాజేష్ నాయక్, మహేందర్‌రెడ్డి, భాస్కర్, రాఘవరావు, కుమార్, యాకయ్య, రమేష్, యాకాంతరావు, మదార్, సోమ్వేర్, నాగయ్య, రమేష్, భార్గవ్, శ్రీనివాస్, సోమయ్య, హరీష్, శ్రీను, కిషన్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి




**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇళ్లను కేటాయించాలని ఎంసిపిఐ(యు)పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగ సుధా, నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళిలు డిమాండ్ చేశారు. నర్సంపేటమండల తహసిల్దార్ కార్యాలయంలో శనివారం ఎంసిపిఐ(యూ) పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒకటి రెండు తప్ప మిగతా హామీలు ఏవి కూడా అమలు కావడం లేదన్నారు . సీజనల్ వ్యాధులు విజృంబిస్తున్న క్రమంలో గ్రామాల్లో తక్షణమే హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. ప్రజాస్వామిక హక్కులపై గత పాలకుల వలే నిర్బంధాలు తీవ్రమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు . ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ సర్కార్ ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకుడు కర్నె సాంబయ్య, జన్ను విజయ, దొమ్మాటి విమల, గొడిశాల లక్ష్మి, సోలంకి భాగ్య, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ వ్యక్తి పీవీ నర్సింహారావు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఆర్థిక సంస్కరణలతో దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేసిన గొప్ప మేధావి మాజీ ప్రధాని పివి నరసింహారావు అని గ్రామ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి కొనియాడారు. శనివారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 104 వ జయంతిని పురస్కరించుకొని లక్నెపల్లి గ్రామంలోని పీవీ నరసింహా రావు స్మారక భవన్ లో పీవీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో పీవీ స్మారక భవన్ నిర్మించడం ఎంతో సంతోషంగా ఉందని, బహుముఖ ప్రజ్ఞాశాలి గా దేశ ప్రదాని పదవీ బాధ్యతలను ఎంతో ఉన్నతంగా నిర్వహించి ఆ పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు పీవీ నరసింహారావుఅని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలని, ఆయన చూపిన బాటలో నడిచి ఒక క్రమశిక్షణ కలిగిన పౌరులుగా మెలగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగేశ్వర్ రావు, పీవీ నరసింహారావు స్మారక భవన్ సిబ్బంది రాయపరెడ్డి, పాఠశాల విద్యార్థులు, గ్రామస్థులుపాల్గొన్నారు.

## భద్రకాళీ ఆలయంలో మూడో రోజు చేరుకున్న శాఖాంబరి ఉత్సవాలు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలోని పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమైన నిత్యాహ్నికం, క్షీరాన్న నివేదన నీరాజన మంత్ర పుష్పములతో ముగిసింది. శాకంభరీ ఉత్సవ నిర్వహణలోని మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా అమ్మవారి దశ మహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి మరియు షోడశీ క్రమాన్ని అనుసరించి ఉదయం కుల్లా గా, సాయంకాలం నిత్యక్లిన్నా గాను అమ్మవారిని అలంకరించి నవరాత్ర విశేష పూజలు నిర్వహించారని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. కుం లాతీతి కుల్లా భూమిని ఉద్ధరించింది కాబట్టి అమ్మవారిని కుల్లాగా పిలుస్తారు. రాక్షసుల భారినుండి వరాహమూర్తి రూపంలో నారాయణుడు భూమిని తన కోరలపైకి ఎత్తుకొని రాక్షస సంహారం చేసి ఈ భూమండలాన్ని కాపాడారు. నారాయణ మూర్తిలోని ఆ వారాహి శక్తియే ఈ కుల్ల మాత. భూమండలాన్ని ఉద్ధరించి సకల సస్యాభివృద్ధి ఫలాది వృక్ష సమూహములను వృద్ధి చేసి అసురీ శక్తులనుండి సమస్త ప్రాణి కోటిని రక్షించి పెంచి పోషిస్తుంది ఈ తల్లి, ఈమెను ఆరాధించిన వారికి శత్రుబాధ తొలగిపోతుంది. ఇదే ఫలితాన్ని షోడశీ క్రమంలోని నిత్యక్లిన్నా అమ్మవారు ఇతోధికంగా ఇస్తుంది.

## వరంగల్ ఏఎస్‌పిగా శుభం ప్రకాష్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్ డివిజన్ ఏ. ఎస్పీగా ఎన్. శుభం ప్రకాష్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2022 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన శుభం 2024 సంవత్సరంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ఆరు నెలల పాటు ట్రైనీ ఐ. పి. ఎస్ గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం వరంగల్ ఏసీపీ గా పనిచేస్తున్న నందిరాం నాయక్ డిజిపి కార్యాలయంకు బదిలీ అయ్యారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఏపీఎం రవీందర్ అన్నారు. శనివారం గ్రామ స్వర్ణభారతి మండల సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ మహిళలు సామాజిక సేవా రంగంలో రాణించాలని, మహిళలందరు కోటీశ్వరులు కావాలని తెలిపారు. నూతనంగా గ్రామ సంఘం అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారులకు రెండు రోజుల శిక్షణ ఇవ్వడం జరిగిందని ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామ సంఘాల నిర్వహణ, నియమ, నిబంధనలు, కట్టుబాట్ల గురించి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ మెరుగు నర్సింగం, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, సోమయ్య, జ్యోతి, రాధిక, సీఆర్‌పీస్ నాగలక్ష్మి, సంతోష, గ్రామ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు హాజరయ్యారు.

## పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శించిన పొన్నాల

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** కాలి తొంటికి గాయమై చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకులు పొన్నాల లక్ష్మయ్య శనివారం పల్లా నివాసంలో పరామర్శించారు. ఆరోగ్య బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడొద్దని ధైర్యం చెప్పారు. త్వరలో కోలుకొని ప్రజాక్షేత్రంలో ఉండాలని ఆకాంక్షించారు. పొన్నాలతో పాటు పల్లాను పరామర్శించిన వారిలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్, నాయకులు నర్సయ్య, పంతులు గురువయ్య, ఎండి మాజీద్, రఘు ఠాకూర్, మహేష్ పాల్గొన్నారు.

## బతుకమ్మ కుంట అభివృద్ధిలో మున్సిపల్ కార్మికులు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ పట్టణంలోని బతుకమ్మ కుంటను తీర్చిదిద్దడంతో మున్సిపల్ కార్మికులు బాగస్వాములు అవుతున్నారు. ఒక వైపు కోటీ 50లక్షల రూపాయలతో పనులు జరుగుతుందగా మరో వైపు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, శానిటి ఇన్స్‌పెక్టర్ పులి శేఖర్ ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలు, గడ్డిని మున్సిపల్ కార్మికులు తొలగిస్తున్నారు. గత మూడు రోజులుగా ఇరవై మందికి పైగా కార్మికులు ఉదయం 6 గంటలకు విధుల్లో చేరి మధ్యాహ్నం వరకు పిచ్చి మొక్కలు తొలగిస్తున్నారు. బతుకమ్మ కుంట కట్ట వాల్‌ను రాయితో నిర్మాణం చేయడంతో సందుల్లో పెరిగిన చిల్లెడు తదితర పిచ్చిమొక్కలు వాకర్లకు ఇబ్బందిగా మారాయి. ఉదయాన్నే వాకింగ్ చేసే వారు జిల్లెడు మొక్కల వాసన పీల్చుకోవాల్సి వస్తుంది. ఈ విషయం కలెక్టర్‌కు తెలియడంతో స్వయంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ వెంటనే పిచ్చిమొక్కల్ని తొలగించాలని ఆదేశించారు. దీనితో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు ఉదయం 6 గంటలకు బతుకమ్మ కుంటకు చేరుకొని కార్మికులతో పనులు చేయిస్తున్నారు. ఉదయం నుండే పిచ్చమొక్కల్ని తొలగిస్తున్న కార్మికులు, అధికారులను వాకర్స్ అభినందించారు.

## గానుగుపహాడ్ రోడ్డు వంతెనకు మరమ్మతు

**ప్రజాపక్షం/జనగామ రూరల్:** జనగామ మండలంలోని హుస్నాబాద్ వెళ్లె రోడ్డు గానుగుపహాడ్ వద్ద రిపేర్‌లో ఉండగా జనగామ సిఐ దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పోలీసులు తాత్కాలికంగా మరమ్మత్తు చేయించారు. ఇటీవల ఆ రోడ్డును సూచిన డిసిపి, ఏసిపిలు అత్యంత ప్రమాదకరంగా ఉన్నందున బాగు చేయించాలని ఆదేశించిన నేపధ్యంలో జనగామ సిఐ ప్రత్యేక చొరవ తీసుకొని శనివారం మరమ్మత్తు చేయించారు. నాలుగు టప్పర్ల మొరం పోయడంతో పాటు ప్రమాదం జరగకుండా మరమ్మత్తు చేయించారు.

## ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం



**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండలంలోని కాస్తుర్బా గాంధీ బాలికా విధ్యాలయంలో 230లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను,ప్రయోగశాలలను ప్రారంభోత్సవం కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హజరై ప్రారంభిచారు.ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు పాఠశాల స్పెషల్ అధికారి స్వప్న విధ్యార్థులతో ఘనంగా స్వాగతం పలికారు. పాఠశాల అవరణంలో ఎమ్మెల్యే,కలెక్టర్ మొక్కలు నాటి విధ్యార్థులకు స్కూల్ యూనిఫాం,పుస్తకాలను పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తునట్లు తెలిపారు.ప్రతి విధ్యార్థి సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డకా ఉపాధ్యయ నియామకాలు చేపట్టామన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 54వేల ప్రభుత్వ ఉధ్యోగాలకు భర్తీ చేయడంతో పాటు ఇతర ప్రభుత్వ ఉధ్యోగాలకు పదోన్నతులు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.విధ్యార్థులు లక్ష్యాలను ఎంచుకోని పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని విధ్యార్ధులకు సూచించారు.స్పెషల్ అధికారి స్వప్న పాఠశాలకు చేతిపంపు,పాఠశాల ప్రహరి గోడ,డయాస్ నిర్మాణం అడిగిన మేరకు కలెక్టర్ నిధులు విడుదల చేస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలల ఉపాధ్యయులతో సమావేశం ఏర్పటు చేసి గురుకుల పాఠశాలలకు కావలిసిన అన్ని వసతులను కల్పిస్తామాని కలెక్టర్ రహుల్ శర్మ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే,కలెక్టర్ విధ్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి,అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ,జిసిడిఓ శైలజ,తహసిల్దార్ విజయలక్ష్మీ,ఎంపిడివో అనిత,మండల అధ్యక్షుడు కొటగిరి సతీష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి,లింగంపెల్లి కిరణ్ రావు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎర్రబెల్లి

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ఎంఆర్‌పీఎస్ నాయకులు ఐత రాజు సోదరుడు చేరాలు కూతురు ఎమస్తా నూతన పుష్పాలంకరణ కార్యక్రమంలో శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టి జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, నాయకులు మధు, రంగారెడ్డి, సురేందర్, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్‌గౌడ్, మధుకర్‌రెడ్డి, నర్సయ్య, రాంచందర్, సుధాకర్, చందు రాము, ఉపప్లయ్య, ప్రసాద్, యూసుఫ్, యాకయ్య, ఎల్లస్వామి, సాయిగౌడ్, సతీష్, సింహాద్రి, రవి, కిషోర్, జంపి, రాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ వల్ల కార్మిక వర్గానికి తీవ్రంగా నష్టం



**ప్రజాపక్షం/కమలాపూర్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ వల్ల కార్మిక వర్గానికి తీవ్రంగా నష్టం జరుగుతుందని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని హమాలి కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు, ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.ఉప్పలయ్య, బొట్ల చక్రపాణిలు పిలుపునిచ్చారు.శనివారం కమలాపురం మండల కేంద్రంలో హమాలీ కార్మికుల విస్తృత సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు.మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తూ దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులను భవిష్యత్తులో యజమానులకు కట్టు బానిసల్లాగా మార్చే ప్రయత్నం చేస్తుందని అందుకే ఈ కోడ్లు రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు పైబడిన హమాలీలకు 9000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, తదితర డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న దేశభక్తి సమ్మెలో జిల్లాలోని హమాలీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సమ్మె కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్ల అశోక్, నాయకులు దాసరి రవీందర్, ఉచిత తిరుపతి, చుక్క రవి, ఐలయ్య, పాక కుమారస్వామి, బండి ఆనందం, వరికోల్ రాజు, మాట్ల అనిల్, సదానందం తో పాటు 100 మంది హమాలీలు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన మెపా తెలంగాణ రాష్ట్ర కమిటీ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రానికి చెందిన రెవిన్యూ ఉద్యోగులు అన్నెబోయిన రాజేష్ ఖన్నా,ముదిరాజ్ ఊపిరి తిత్తుల జబ్బుతో ఇబ్బంది పడుతూ హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక సాయం కోసం ఆయన కుటుంబ సభ్యులు సోషల్ మీడియాలో వేడుకోగా విషయం తెలుసుకున్న మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర కమిటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ,పిలుపు మేరకు రాష్ట్రంలోని 95 దాతలు రాతలు స్పందించి 60 వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సహాయాన్ని అన్నెబోయిన రాజేష్ కన్నా ముదిరాజ్ భార్య రమ , ఇద్దరు కూతుళ్లకు కుటుంబ సభ్యుల సమక్షంలో మెపా రాష్ట్ర ,జిల్లా కమిటీ సభ్యుల చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి బిడ్డల కష్టసుఖాల్లో మెపా ఎల్లవేళలా ముందుంటుందని, మెపా చేస్తున్న సేవా కార్యక్రమాలను పలు ముదిరాజ్ సంఘాలు అనుసరిస్తూ అభినందించడం జరుగుతుందని అన్నారు. గత 8 సం రాల కింద కిడ్నీ సంబంధిత వ్యాధితో బయటపడుతున్న రాజేష్ ఖన్నా ముదిరాజ్ కు కిడ్నీ దానం చేసిన భార్య రమ గొప్పతనం అందరికి ఆదర్శం అని రమ ను కొనియాడారు.ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపిన రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్ ను అభినందించారు. ఆర్థిక సహాయం అందించిన ముదిరాజ్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర గౌరవ సలహాదారులు పులి ప్రభాకర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, సింగారపు రామకృష్ణ,నీరటి రాజు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పులి రాజేష్, ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్,వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవీందర్, హనుమకొండ జిల్లా జిల్లా గౌరవ అధ్యక్షులు పులి సదానందం,వాసు శ్రీనివాస్,గువ్వ శ్రవణ్ ముదిరాజ్ లతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గోదావరి ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించండి



**ప్రజాపక్షం/మంగపేట:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం టీ.కొత్తగూడెం, ములుగు జిల్లా మంగపేట మండలం అకినేపల్లి మల్లారం జంట గ్రామాలను సస్యశ్యామలం చేసిన గోదావరి నది సీతారామ ఎత్తిపోతల పథకం కొంతకాలంగా మరామ్మత్తు లకు గురై రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నందున ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి విజ్ఞప్తి చేశారు శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జిల్లా సరిహద్దు గ్రామమైన టి కొత్తగూడెం అకినేపల్లి మల్లారం గ్రామాలను సందర్శించారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎంపీ బలరాం నాయక్ చొరవ తీసుకొని ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పునరుద్ధరించి ప్రారంభించాలని అకినేపల్లి మల్లారం టీ కొత్తగూడెం జంట గ్రామాలు కలిపి సుమారు రెండు వేల ఎకరాల ఆయకట్టు సస్యశ్యామలం చేయాలని సాంబశివరెడ్డి ఎమ్మెల్యే పాయం కి విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు చేగర్శల నుండి టీ కొత్తగూడెం వరకు గల ఆర్ అండ్ బి రోడ్డు మంజూరు చేయాలని అదే విధంగా మణుగూరు ఆర్టీసీ డిపో నుండి టీ.కొత్తగూడెం పల్లె వెలుగు బస్ సర్వీస్ పునరుద్ధరిస్తే టీ కొత్తగూడంతో పాటు అకినేపల్లి మల్లారం గ్రామ ప్రజానీకానికి ఉపయోగపడుతుందని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం నాసిరెడ్డి సాంబశివరెడ్డి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డీ, నాగిరెడ్డి, కటుకూరి శేషయ్య, పాడి హేమంత్ రెడ్డి, దాట్ల నరేష్, రాజేష్, ముద్దుకృష్ణ, చింటూ అకినేపల్లి మల్లారం టి కొత్తగూడెం జంట గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలి




**ప్రజాపక్షం/రాయపర్తి:** రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలని జిల్లా మెజిస్ట్రేట్ హారిక అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో రైతులకు, విత్తన డీలర్లకు విత్తన ఎంపిక, కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు యూరియా వాడకం వల్ల చీడపీడలు పెరిగి రైతులకు ఎక్కువ ఖర్చు వస్తుందని, అందువల్ల యూరియా వాడకాన్ని తగ్గించాలన్నారు. వరి కంటే ముందు పచ్చిరొట్టె పైరు తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. రైతులు పంట మార్పిడి దిశగా ఆలోచించాలన్నారు. తప్పనిసరిగా సీల్డ్ ప్యాకెట్లలోని విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైసర్ రజనీ, తహశిల్దార్ శ్రీనివాస్, వర్ధన్నపేట సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ రాజేందర్, మండల వ్యవసాయాధికారి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:** స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ మండల పార్టి అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్ అన్నారు. శనివారం మండలంలోని శివరామాపురం, రాగన్నగూడెం, తిర్మలాయపల్లి గ్రామాలలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి కట్టుగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, నాయకులు మధు, సంతోష్‌గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రాజేందర్, సోమయ్య, మండల నాయకులు ఎల్లస్వామి, చందు రామ్, సతీష్, యాకయ్య, యాకూబ్‌రెడ్డి, మల్లేష్, రవి, ఉప్పలయ్య, ప్రశాంత్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరుపాటి నిత్యావసరాలు అందజేత

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన శశిరేఖ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం మృతురాలి కుటుంబాన్ని పరుపాటి శ్రీనివాస్ పరామర్శించి 50కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, నాయకులు మధు, సురేందర్ రాథోడ్, రంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, నర్సయ్య, రాంచందర్, రాము, గురునాథం, ప్రసాద్, యూసఫ్, యాకయ్య, ఎల్లస్వామి, సాయిగౌడ్, సతీష్, సింహాద్రి, రవి, కిషోర్, జంపి, రాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ వీరున్ని కోల్పోయిన బహుజన సమాజం

**ప్రజాపక్షం/టేకుమట్ల:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి అడవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్లో మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన మవోయిస్టు కేంద్ర కమీటి సభ్యుడు,ఏవోబి స్పెషల్ జోనల్ కమీటి కార్యదర్శి ,2004 శాంతి చర్చల ప్రతినిధి గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ మృతి చెందిన విషయం అందరికి తెలిసిందే గాజర్ల రవి సంస్మరణ సభ శనివారం మండలంలోని వెలిశాలలో నిర్వహించారు.ఈ సంస్మరణ సభకు మాజీ స్పీకర్,ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి,బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడ జాజుల శ్రీనివాస్‌గౌడ్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్,భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్‌లు పాల్గోన్నారు.గాజర్ల కుటుంబ సభ్యులను పరామర్శించి రవి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.సామన్య కుటుంబంలో జన్మించిన గాజర్ల రవి యువకుడిగా ఉన్న రోజుల్లోనే బడుగు,బలహీన వర్గాల పేద ప్రజల పక్షాన పోరాటాలు చేసి అడవి బాట పట్టి 34 ఏళ్ల పాటు అజ్ఞాత జీవితం గడిపి ఎన్‌కౌంటర్‌లో మృతి చెందడంతో బహుజన సమాజం ఒక విప్లవ వీరున్ని కోల్పోయిందన్నారు.గాజర్ల రవి అలియాస్ గణేష్ ఆసాయ సాధన కోసం పాటుపడి సమ సమాజాన్ని నిర్మించుకుందామని జాతీయ అధ్యక్షుడ జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో చిర్ర రాజు,అశోక్ గౌడ్,జగన్,నేరేళ్ళ

## హస్తినాపురం, ఎస్ఆర్ నగర్ కాలనీల అభివృద్ధికి కృషి



ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని హస్తినాపురం, ఎస్ఆర్ నగర్ కాలనీ అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ మున్సిపల్ డిఇ ఉపేందర్‌కు ఆదేశించారు. శనివారం కాలనీలో పలు సమస్యలపై ఉదయం పర్యటించి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను తెలుసుకుని వాటిపై చర్చించారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రధానంగా వరద నీరు, కొత్తబజారు నుంచి వచ్చే కాలువ నీరు బయటకు వెళ్ళేందుకు ప్రధాన సమస్యగా ఎమ్మెల్యే స్వీకరించారు. అలాగే రైల్వే గేటు నుంచి అండర్ పాస్‌కు 40ఫీట్ల రోడ్డు నిర్మాణం కూడా అవసరంగా ఆయన భావించారు. కాలనీకి వచ్చేసిన ఎమ్మెల్యేను కాలనీ అధ్యక్షులు కల్లూరి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి తీగల దుర్గేష్, ట్రెజరర్ పసునూరి విద్యాసాగర్, కాలనీ కమిటి సభ్యులు రవీందర్, వాంకడోత్ రమేష్, మురళీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 11వార్డు కాంగ్రెస్ ఇంచార్జి నజీర్, కాంగ్రెస్ నాయకులు ఖలీల్, ఎడ్ల రమేష్, బోనగిరి గిరిధర్‌గుప్త, మొగిలి ప్రసాద్‌రెడ్డి, పోతురాజు, వంగ వెంకటరమణ, కాంగ్రెస్ ఎస్‌టిసెల్ జిల్లా అధ్యక్షుడు బోడ రవినాయక్, మాజీ వార్డు కౌన్సిలర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఇంటికే ఎరువు మందు బస్తాలు అందించాలి



ప్రజాపక్షం/తొర్రూరు : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బాధ్యులు, సహకార సంఘం పరిధిలో ఉన్న గ్రామాలు, తండాలకు నేరుగా దుక్కి మందు, యూరియా బస్తాలను రైతుల ఇంటికి చేర్చే విధంగా సదుపాయాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మాజీ అధ్యక్షులు తమ్మెర విశ్వేశ్వర రావు డిమాండ్ చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యాపారం అభివృద్ధి చేసుకోవడానికి, రైతులకు సహకారంగా ఉండటానికి రవాణా ఖర్చు తీసుకోనైనా రైతుల ఇంటి వద్దకు మందు బస్తాలను అందిస్తే సహకార సంఘం రైతాంగానికి సహాయం చేసినట్లుగా అవుతుందన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సహకార సంఘం, బాధ్యులు వారి సేవా నిరతిని గ్రామాలకు విస్తరింపజేయాలని, రైతుల ముంగిట్లోనే ఎరువుల బస్తాలు, క్రిమిసంహారక మందులు అందించి వ్యవసాయ రంగాన్ని కాపాడాలని అన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ నుంచే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి రైతులకు సహకార సంఘానికి సహకారంగా ఉంటూ తొర్రూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాలని అన్నారు.

## నేరాల నియంత్రణకు సమర్థవంతంగా పని చేయాలి



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: పోలీసు అధికారులు, సిబ్బంది నేరాల నియంత్రణకు సమర్థవంతంగా పనిచేయాలనీ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్లలో నేరాల నమోదు, పెండింగ్ కేసులు, ఎన్‌బిడబ్ల్యు, వారెంట్లు, ఎస్సీ, ఎస్టీ కేసులు, మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలు, పోక్సో కేసులు, కోర్టు మానిటరింగ్, శిక్షల అమలుపై చర్చించి, పోలీసు అధికారులకు మార్గనిర్దేశం చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు విధులను విజిబుల్ పోలిసింగ్ తో పాటు ప్రభావవంతంగా నిర్వర్తించాని అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున పోలీసు అధికారులు, సిబ్బంది పకడ్బందిగా పని చేయాలని, గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసుల పనితీరు ను సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన ఫంక్షన్ వర్టికల్ లలో ఎవ్వరికి కేటాయించినా విధులను వారు అప్డేట్ చేస్తూ మెరుగుపరచుకోవాలని సూచించారు. సైబర్ మోసాలపై, మహిళా భద్రతపై అవగాహన కల్పించాలనీ, సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఏ.నరేష్ కుమార్, భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డిఎస్పీలు సంపత్ రావు, సూర్య నారాయణ, నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలి



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే ఆకాంక్షించారు. శనివారం భూపాలపల్లి మంజూరునగర్ లోని పాత కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అదనపు తరగతి గదులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ఇతర అధికారులతో కలిసి పాల్గొని ప్రారంభించారు. ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు, విద్యార్థులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు విస్లావత్ దేవన్, పిప్పాల రాజేందర్, బుర్ర కొమురయ్య, నాయకులు అప్పం కిషన్, మాజీ కౌన్సిలర్లు ముంజల రవీందర్,దాట్ల శ్రీనివాస్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం ఎమ్మెల్యే జీఎస్సార్**

శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు రెడ్డి కాలనీలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీలోని 30 వార్డులు 19వ వార్డు రెడ్డికాలనీ వాసులను ఆదర్శంగా తీసుకుని అన్ని వార్డుల్లో దొంగతనాలు, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు కాళేశ్వరం విద్యార్థిని ఎంపిక



ప్రజాపక్షం/కాళేశ్వరం: క్రీడా పాఠశాల ప్రవేశం కోసం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలో పాల్గొనేందుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటి శ్యామ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన క్రీడా పోటీల్లో పాల్గొని జిల్లాలో రెండవ స్థానంలో నిలిచిన కాళేశ్వరం గ్రామానికి చెందిన విద్యార్థిని కోల శాన్వి రాష్ట్ర స్థాయిలో ఎంపికైయ్యారు.హైదరాబాద్ హకీంపేట్ లో జులై 1 నుండి జరుగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థిని పాల్గొంటారని ఆయన తెలిపారు. మారుమూల గ్రామానికి చెందిన బాలిక రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపిక కావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ఈ పోటీల్లో విజేతగా నిలిచి స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశం పొందాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతే ధ్యేయంగా రోటరీ సేవలు

ప్రజాపక్షం/గజ్వేల్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా రోటరీ 3150 సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని పిడిజి రవి వడ్లమాని పేర్కొన్నారు. శనివారం సింగన్న గూడలో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వచ్చే నవంబర్ 14న చిల్డ్రన్స్ డే సందర్భంగా వెయ్యి సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్, హెల్ప్ టు నీడి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో సేవలు మరింత విస్తృతం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బెంచీలు, మూస్ అందజేస్తుండగా, నిష్ణాతులైన గురువులు ఉన్న ప్రభుత్వ బడుల్లో మెరుగైన వసతులు అందించాలనే లక్ష్యంతో హ్యాపీ స్కూల్స్ పేరున పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నా నేస్తం నినాదంతో కోటి మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకోగా, ఒక్కో విద్యార్థికి తనకు నచ్చిన ఒక్కో మొక్క నాటి వెసులుబాటు చేసుకుని మొక్కలను నాటాలని అన్నారు. నా నేస్తం నినాదంతో మీకు నచ్చిన పేరును చెట్టుకు పేర్కొని ప్రతిరోజు ఆ చెట్టుతో స్నేహం చేస్తూ ఉండాలని, నీరు పోసి పెంచాలని సూచించారు. భవిష్యత్తు బాగుండాలంటే విద్యార్థులు ఇష్టంగా చదవాలని, అప్పుడే భవిష్యత్తులో లగ్జరీ లైఫ్ మీ దరి చేరుతుందని వెల్లడించారు. అనంతరం హెల్ప్ టు నీడి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మహేష్ రావు మాట్లాడుతూ సింగన్న గూడ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అవసరం ఉన్న ప్రతిచోట సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీజీలు రాజ్యలక్ష్మి, హనుమంత రెడ్డి, క్లబ్ చైర్మన్లు కొడాలి చంటి, దాస జగదీశ్వర్, కుంట కరుణాకర్ రెడ్డి, బాబు గౌడ్, క్లబ్ అధ్యక్షుడు నరసింహారెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి సాయి రెడ్డి, డిసిసిబి జిల్లా డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, మండల విద్యాధికారి ఉదయ్ భాస్కర్ రెడ్డి, హెచ్‌ఎం రహీం, మాజీ సర్పంచ్ బాలకృష్ణ, రోటరీ పూర్వ అధ్యక్షులు డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ ఆనంద్ రెడ్డి, కడపల నరసింహారెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ డిజి పాఠశాలలో ఘనంగా మెహంది వేడుక



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: స్థానిక భూపాలపల్లి ఎస్ఆర్ డిజి పాఠశాలలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మెహంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై తమ పిల్లలకు మెహందితో అలంకరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ గద్దం కృష్ణ చైతన్య మాట్లాడుతూ గోరింటాకు చెట్టుకు ఒక గొప్ప చరిత్ర ఉందని అది పార్వతీ దేవి రుధిరం నుండి జన్మించిన మొక్క అని ఆడవారికి అలంకారప్రాయంగా గోరింటాకు పెట్టుకుంటారని దీని ద్వారా ప్రతి నిత్యం కష్టపడి పనిచేసే ఆడవారి హార్మోన్స్ ఇన్ బ్యాలెన్స్ బ్యాలెన్స్ చేస్తాయని అట్లాగే శరీరంలోనున్న వేడిని తగ్గిస్తాయని వేళ్ళకు ఉన్నటువంటి గోర్లు పుచ్చిపోకుండా కాపాడతాయని గోరింటాకు ముద్ద మింగడం వల్ల కడుపులో ఉన్న బ్యాక్టీరియా నశిస్తుందని దీని ద్వారా అనేక ఆరోగ్యకరమైన ఉపయోగాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శివాలయం వీధిలో వైద్య శిబిరం



ప్రజాపక్షం/వాజేడు: ములుగు జిల్లా వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల మండల కేంద్రంలోని వాజేడు నాగారం గ్రామంలో వైద్యాధికారి మధుకర్ ఆధ్వర్యంలో శనివారం మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల పట్ల ఇంటింటికి వైద్య సర్వే నిర్వహించి, శివాలయం వీధిలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 36 మంది రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. పరీక్షించుకున్న వారిలో గర్భవతులు, బాలింతలు, క్షయ వ్యాధి, రక్తపోటు, మధుమేహం వంటి వారు ఉన్నారు. అలాగే కాలి ప్రదేశంలో వర్షపు నీరు పేరుకుపోయి ఉండడంతో ఆ నీటిలో టిమోపాస్ మందును చల్లారు. గ్రామంలోని ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, దోమలు, ఈగల ద్వారా వ్యాపించు వ్యాధులపై అవగాహన కల్పించి, కాచి చల్లార్చిన నీరు త్రాగాలని, దోమతెరలను వాడాలని, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుకర్ హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జులై 9న దేశవ్యాప్త సమ్మె

ప్రజాపక్షం/వాజేడు: జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వాజేడు మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం జేంద్ర అన్నారు. రత్నం రాజేందర్ మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాన్ని రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని, ఈ లేబర్ కోడ్ లను కార్మికులకు నష్టం చేకూర్చే పద్ధతిలో తీసుకువచ్చిందని, వీటి వలన కార్మికులకు ఉన్న హక్కులను హరించి వేస్తుందని, కార్మికుల సంఘటితం అయ్యేందుకు సంఘాన్ని ఏర్పరచుకునేందుకు వీలు లేకుండా చేసిందని, కనీస వేతనాల చట్టాన్ని కూడా సవరణ చేసిందని కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాలు లేకుండా చేస్తుందని, ఈ నాలుగు లేబర్ కోడ్ లను వలన కార్మికులు నష్టపోతున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుందని ఈ సమ్మెలో వాజేడు మండలంలో ఉన్న స్కీమ్ వర్కర్లు, గ్రామ పంచాయతీ వర్కర్ లు సంగటిత,అసంఘటిత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొప్పుల రఘుపతిరావు, కంబాలపల్లి కొండయ్య, సరిత, వసంత, లక్ష్మి, జ్యోతి, చెన్నం ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి రెండు లక్షల 50 వేలు

ప్రజాపక్షం/పాపన్నపేట
పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి రెండు లక్షల 50 వేల రూపాయల విలువగల స్టీల్ ఇప్పించి మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి దాతృత్వం చాటుకున్నారు. మండల పరిధిలోని కొత్త లింగాయపల్లిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెద్దమ్మ గుడికి 2,50,000 విలువగల స్టీల్ ఇప్పించారు. దీనితో శనివారం నాడు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, పట్లోళ్ల శశిధర్ రెడ్డికి లింగయపల్లి గ్రామస్తులతో పాటు ముదిరాజ్ సంఘం సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు. పార్టీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచులు నవీన్ గౌడ్, గురుమూర్తి గౌడ్, శ్రీనాథ్ రావు, మల్లేశం, రాణి కిష్టయ్య, లక్ష్మి దుర్గయ్య, మాజీ ఎంపీటీసీలు పూల్ సింగ్, సరస్వతి వెంకటేశం, గోపాల్, పవిత్ర దుర్గయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రానికి బస్సు నడిపండి సారూ..

**ప్రజాపక్షం/రేగోడ్:** బస్సు సౌకర్యం లేకపోడంతో జిల్లా కేంద్రం మెదక్ వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తిత్వం చేశారు గతంలో మెదక్ డిపోకు చెందిన రెండు బస్సులను మెదక్ నుంచి పెద్ద శంకరం పేట్ రేగోడ్ మీదిగా నారాయణఖేడ్ వరకు నడిపే వారని అతర్వాత ఒకే బస్సును రేగోడ్ వరకు కొనసాగించారు ప్రస్తుతం బస్సు సౌకర్యాన్ని నిలిపివేయడం తో మెదక్ వెళ్లేందుకు రైతులకు ఉద్యోగస్తులకు వ్యాపారస్తులకు ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది ఏర్పడింది బస్సు సౌకర్యం లేకపోవడంతో బోడ్మెటి పల్లి వెళ్లి బస్సు ఎక్కాల్సిన పరిస్థితి ఉందని అంటున్నారు నారాయణఖేడ్ డిపో బస్సును రేగోడ్ పెద్ద శంకరం పేట మీదుగా మెదక్ నడిపించారు కోరుతున్నారు..

## వానకాలం పంటలపై రైతులకు పలు సూచనలు



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి పిటి గ్రామ పంచాయతీ పరిధిలోని ధర్మరాజుపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారులు శనివారం వానకాలం పంటల పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు నర్సాపూర్ గంగమల్లు పాల్గొని, మండల వ్యవసాయ అధికారిణి స్రవంతి తో కలసి రైతులకు పంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో నారు మడిలో తీసుకోవలసిన మెలకువల గురించి,వరి పంటల యాజమాన్యం పై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులు తమ వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులకు అందించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సచిన్, వ్యవసాయ అధికారులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన



**ప్రజాపక్షం/నర్సాపూర్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి మహిళా సంఘాలచే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కార్యక్రమంలో భాగంగా శనివారం సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం నర్సాపూర్ పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ భూముల్లో చీఫ్ ఆడిటింగ్ ఆఫీసర్ కృష్ణారావు బృందం స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థల పరిశీలనతో పాటు దగ్గరలో ఉన్న సబ్ స్టేషన్ కి పవర్ సప్లై అందజేతపై పరిశీలన చేయడం జరిగింది అన్నారు. నర్సాపూర్ మండలంలోని నాలుగు గ్రామ సంఘాల ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించబోతున్నామని, మొదటగా రెండు మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆడిటింగ్ ఆఫీసర్ కృష్ణారావు తో పాటు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, నాబార్డ్ నుంచి ఏజీఎం రామారావు, కన్సల్టెంట్ రామకృష్ణ, రెడ్ కు సంస్థ నుంచి రవీందర్ చౌహాన్, డిస్టిక్ మేనేజర్ మోహన్, విద్యుత్ శాఖ ఏడి రమణారెడ్డి, దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాస్, ఎపీఎం గౌరీ శంకర్ ఏపీవో అంజిరెడ్డి, మండల సర్వేయర్ అభిలాష్ తో పాటు ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఓల్డ్ ఏజ్ హోమ్‌ను తనిఖీ చేసిన న్యాయమూర్తి ఎం.హేమలత



**ప్రజాపక్షం/నర్సాపూర్:** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నర్సాపూర్ స్థానికంగా ఉన్న విజన్ ఓల్డ్ ఏజ్ హోమ్ ను న్యాయమూర్తి ఎం.హేమలత, ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. అనంతరం విజన్ ఓల్డ్ ఏజ్ హోం లో ఉన్న వృద్ధులతో ప్రత్యక్షంగా కలిసి వారి బాగోగులు అడిగి తెలుసుకోవడం జరిగింది. పలువురు వృద్ధులు వారికి పింఛన్ రావట్లేదని పింఛన్ మంజూరు చేయించమని న్యాయమూర్తిని కోరడం జరిగింది. న్యాయమూర్తి స్పందిస్తూ అర్హులైన వ్యక్తులకు సంబంధిత అధికారుల ద్వారా మాట్లాడి మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ద్వారా పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. అదే విధంగా వృద్ధుల పట్ల ప్రేమ అనురాగాలతో మమకారంతో వారిని చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీస్ న్యాయవాది సి.హెచ్.స్వరూప రాణి, ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రతినిధి సుధాకర్ రెడ్డి, సిబ్బంది సుజాత, శిరీష, రాజు లీగల్ సర్వీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం, ప్రజా ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### ప్లాస్టిక్ రహిత నర్సాపూర్ గా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాపక్షం/నర్సాపూర్: రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్యం, ప్రజా ఆరోగ్య పై ప్రత్యేక దృష్టి పెడుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలో ఉదయం 6 గంటలకే నర్సాపూర్ చేరుకొని పట్టణంలోని పలు వార్డులు తిరుగుతూ పారిశుద్ధం ఎలా ఉందని పరిశీలించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మున్సిపాలిటీ అభివృద్ధి ప్రధాన ఏ జెండాగా ప్రభుత్వం ప్రతిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీ లో శానిటేషన్, మౌలిక వసతుల కల్పన అభివృద్ధి దిశగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అన్నారు పట్టణ ప్రజలు బాధ్యతగా మెలిగి పరిసరాల పరిశుభ్రతతో మున్సిపాలిటీ సిబ్బందితో తమ వంతు భాగస్వామ్యం కావాలని సూచించారు. పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధులపై పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మున్సిపాలిటీలో ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు తప్పవని నర్సాపూర్ మున్సిపాలిటీ ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. వైన్ షాపుల నిర్వాహకులు ప్లాస్టిక్ విచ్చలవిడిగా షాపుల ముందు వేస్తే 5 వేల రూపాయల ఫైన్ విధించాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. ప్రభుత్వం ప్రజారోగ్యం, పరిసరాల పరిశుభ్రత మున్సిపాలిటీ అభివృద్ధి ప్రధానంగా విశేష కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఎక్కడపడితే అక్కడ చెత్తపారబోయకుండా ఇంటి ముందుకు వచ్చే చెత్త బండిలో చెత్తను వేయాలని అన్నారు. తడి చెత్త పొడిచిత్త వేరుచేసి వేయాలని ప్రజలకు సూచించారు. వివిధ షాపు యజమానులు మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న స్థలంలో చెత్త వేయరాదని తప్పనిసరిగా మున్సిపల్ సిబ్బందికి అందించాలన్నారు. ప్లాస్టిక్ రహిత మునిసిపాలిటీ అనేది అనేది వైన్ షాపుల నుంచే ప్రారంభం కావాలన్నారు. వివిధ వార్డుల్లో ఉన్న సమస్యలను చేపట్టవలసిన కార్యాచరణ పై ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని అన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## దేశం గర్వించదగ్గ నాయకుడు మాజీ ప్రధాని పీవీ నర్సింహరావు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** దేశం గర్వించదగ్గ నాయకుడు మాజీ ప్రధాని పీవీ నర్సింహరావు అని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ స్రవంతి నవీన్‌గుప్తా నివాసం వద్ద మాజీ ప్రధాని చిత్రపటానికి నివాళి అర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తుచేశారు. అనంతరం శివ్వంపేటలోని ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మార్కెట్ కమిటి మాజీ వైస్ ఛైర్మన్ మాధవరెడ్డి, మాజీ జడ్పీటీసీ కమలపూల్‌సింగ్, గడ్డమీది కృష్ణ, వారాల గణేశ్, బుర్ర మురళీగౌడ్, షేక్ అలీ, వంజరి గౌరిశంకర్, అంజయ్య, పుట్ట మహేందర్, కమలయ్యగారి శ్రీనివాస్, బోయిని నాగరాజుయాదవ్ తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిశీలన

### తహసిల్దార్ శ్రీనివాస్ వెల్లడి

**ప్రజాపక్షం/నిజాంపేట్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ మెరకు నిజాంపేట లో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల సమస్యల పరిశీలన ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ఆగస్టు 15 వరకు దరఖాస్తుల సమస్యలను పరిశీలించడం జరుగుతుందన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**ప్రజాపక్షం/నిజాంపేట్:** సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంగా మారిందని నిజాంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,అన్నారు. ఈ మేరకు మండల కేంద్రానికి చెందిన అనుపటి శిరీష కు 32 వేల రూపాయల చెక్కును అందించారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్,పట్టణ అధ్యక్షులు కొమ్మాట బాబు, వై.వెంకటేశం, వై.శ్రీకాంత్ గౌడ్, గరుగుల శ్రీనివాస్, సిద్ధ గౌడ్, వడ్డె రాములు, కొమ్మాట సుధాకర్, బండారి ఎల్లం, జాల శ్రీకాంత్, రాజు రెడ్డి,,తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం..

### -కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



ప్రజాపక్షం/శివ్వంపేట : బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. శనివారం శివ్వంపేటలో ఆయన మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతినవీన్‌గుప్తా నివాసంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18నెలల్లోనే అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నామని అన్నారు. మన ఊరు మనబడి కింద స్కూళ్లను అభివృద్ధి పేరిట కాంట్రాక్టర్లకు నిధులు సరిగ్గా ఇవ్వకుండా దగా చేశారన్నారు. పేదవారి కళ్లల్లో ఆనందం చూడడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఇల్లురాని నిరుపేదలు బాధపడొద్దని రెండవ విడుతలో మరలా అందిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్దంగా ఉన్నామని బీఆర్ఎస్ నాయకులు చర్చకు సిద్దమా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటరాంరెడ్డి, నర్సాపూర్ మార్కెట్ కమిటి మాజీ వైస్ ఛైర్మన్ మాధవరెడ్డి, లక్ష్మికాంతరావు, మాజీ జడ్పీటీసీ కమలపూల్‌సింగ్, గడ్డమీది కృష్ణ, వారాల గణేశ్, బుర్ర మురళీగౌడ్, షేక్ అలీ, వంజరి గౌరిశంకర్, అంజయ్య, పుట్ట మహేందర్, కమలయ్యగారి శ్రీనివాస్, బోయిని నాగరాజుయాదవ్ తదితరులు ఉన్నారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/కొండపాక:** సోషల్ మీడియా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ పేర్కొన్నారు.కొండపాక మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు అంశాలపై ఎస్సై శనివారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు.అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దని పేర్కొన్నారు.చదువుకోవడం వల్ల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని తెలిపారు.పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలన్నారు.సామాజిక రుగ్మతుల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సముద్రాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల హాస్టల్‌లో అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాపక్షం/కొండపాక :** కొండపాకలోని కెజిబివి బాలికల హాస్టల్‌లో కొండపాక మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌లో అసిస్టెంట్ కుక్ పోస్టులకు అర్హత కలిగినవారు దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.అసిస్టెంట్ కుక్ పోస్టుకు అర్హత ఎడో తరగతి పాసై ఉండాలని, అభ్యర్థులు 18 నుండి 45 సంవత్సరాల లోపు ఉండాలన్నారు.ఈ నెల 30 నుండి 4వ తేదీలోగా దరఖాస్తులను ఆయా పాఠశాలల స్పెషల్ ఆఫీసర్‌లకు అందచేయాలన్నారు.దరఖాస్తు చేసుకునే వారు కొండపాక మండలానికి చెందినవారై ఉండాలని, 7వ తరగతి సర్టిఫికెట్ జత చేయాలన్నారు.మండల లెవెల్ కమిటీ సమావేశంలో అభ్యర్థులను ఎంపిక చేస్తారన్నారు.

# ఎఐటియుసి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బొయిని ప్రసాద్



**ప్రజాపక్షం/ హత్నూర :** హత్నూర మండలంలోని దౌల్తాబాద్ ప్రైమరీ స్కూల్లో గ్రౌండ్లో ఏఐటియుసి 4వ జిల్లా మహాసభ కరపత్రము శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసీ జిల్లా ప్రదాన కార్యదర్శి బొయిని ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికుల శ్రమను బిజేపి పరిపాలకులు కార్పోరేట్ శక్తులు దోచుకోవడమే కాకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వం మానవ జాతి మనుగడను దెబ్బ కొట్టే విదంగా పరిశ్రమల యాజమనులకు అనుకూలంగా 44 చట్టాలను రద్దు చేసారని ఏఐటీయుసి జిల్లా ప్రదాన కార్యదర్శి బోయిన ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేయడంతో పాటు మండిపడ్డారు. జులై 27న సంగారెడ్డిలో జరిగే 4వ మహాసభలకు పెద్ద సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అనసరిస్తున్న కార్మిక వ్యతిరేక విదనాలు ప్రజల మనోభావాలను దెబ్బ కొట్టే విధంగా నరేంద్రమోడీ పరిపాన కొనసాగిస్తున్నడని ఏఐటియుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక సంఘం అద్యక్షులు పిల్లి శ్రీకాంత్ మద్యాహ్న భోజన కార్మికులు డి. మమత నిర్మల మంగలి శోభ నీ చంద్రకళ, ని సంతోష మమతా తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ :** కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించామని ఎఎస్ఐ ప్రకాష్ తెలిపారు. జిల్లా ఎస్పి కాంతి లాల్ పాటిల్ ఆదేశాలు, ఎఎస్పి చిత్తరంజన్ పర్యవేక్షణలో శనివారం జెడ్పిహెఎస్ దహేగావ్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారని పేర్కొన్నారు. మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్, బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, గంజాయి వాడకం, మైనర్ డ్రైవింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించామని వివరించారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ ప్రకాష్ మాట్లాడుతూ సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి. గుర్తు తెలియని లింకులు ఓపెన్ చేయరాదు. గూగుల్ పే, ఫోన్ పే వంటి యాప్‌ల ద్వారా డబ్బులు పంపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. బ్యాంకు అధికారులు ఎప్పటికీ వ్యక్తిగత వివరాలు అడగరు. ఎవరికైనా ఈ మేరకు కాల్స్ వస్తే వెంటనే ఆ నెంబర్‌ను బ్లాక్ చేసి 1930కి ఫిర్యాదు చేయాలి" అని సూచించారు. పోక్సో చట్టాలు, బాల్య వివాహాల ప్రభావం, మహిళలపై అఘాయిత్యాలపై చట్టపరమైన రక్షణ, డయల్ 100, షీ టీం నెంబరు (8712670565) ప్రాముఖ్యత, వ్యక్తిగత ఆత్మవిశ్వాసం, సెల్ఫ్ డిఫెన్స్ అంశాలపై విద్యార్థులకు వివరించారు. రోడ్డుపై వేధింపులు ఎదురైతే వెంటనే సమాచారం ఇవ్వాలని, పేరు గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దహేగావ్ ఎఎస్ఐ ప్రకాష్‌తో పాటు ఉపాధ్యాయులు, కళాబృంద సభ్యులు రాంచందర్, రోహిత్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రజిత, సంఘవి పాల్గొన్నారు.

# మహాన్యూస్ కార్యాలయంపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

భారతీయ కమ్యూనిస్టు పార్టీ



**ప్రజాపక్షం/ సధాశివపేట :** హైదరాబాద్ జుబ్లీహిల్స్ లోని మహా న్యూస్ కార్యాలయం పై దాడి దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని భారతీయ కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) డిమాండ్ చేస్తుంది. ''ఓడలేనమ్మ బోడి'' అనే విధంగా ఫోన్ టాపింగ్ కేసులో ఉక్కిరిబికిరైతున్న బీఆర్ఎస్ నాయకులు జీవించుకోలేక ఇలా బౌతిక దాడులకు పాల్పడం సిగ్గుచేటు అని ఏద్దేవ చేసారు. ఈ దాడిని సిపిఐ తీవ్రంగా ఖండిస్తోందని భవిష్యత్తులో ఇలాంటి బౌతిక దాడులు జరగకుండా ఇలాంటి దుండగులపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని భారతకమ్యూనిస్టు పార్టీ కోరుతుంది.

# 10 ఏళ్లలో హుస్నాబాద్ రూపురేకలు మార్చిన బిఆర్ఎస్

హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఓడితెల సతీస్‌బాబు



ప్రజాపక్షం / హుస్నాబాద్ 28 . గడిచిన పది ఏళ్లలో హుస్నాబాద్ రూపురేఖలు మార్చింది మేమే, బిఅర్ ఎస్ ప్రభుత్వంలో కట్టిన భవనాకు మంజూరు అయిన,పనులకు శంకుస్థాపనలు ప్రారంబోత్సవాలు చేసుకోవడం నలుగురు మత్రులను తీసుకువచి చ నాలుగు ఊకదంపుడు ప్రసంగాలు చేయించి గొప్పలు చెప్పుకోవడం అభివృద్ధికాదని అనవసరపు విమర్శలు చేయడం మానుకుంటే మంచిదని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఓడితెల సతీస్‌బాబు అగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అయన హుస్నాబాద్ తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సతీస్‌బాబు మాట్లాడుతూ హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ అభివృద్ధిపేరుతో హుస్నాబాద్‌కు వచ్చి ఊక దంపుడు ప్రసంగాలు చేసి లేనివి ఉన్నట్లు చెప్పి ప్రజలకు తప్పుదోవ పట్టించడం అయనకు అలవాటు కావచ్చు కాని మాకు పనులు చేయడం అలవాటన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఅర్ సహకారంతోనే నేడు హుస్నాబాద్ లో చేపట్టిన అభివృద్ధి భవనాలు క్యాంపు కార్యాలయం, మున్సిపల్ భవనం, మాతశిశు అరోగ్య కేంద్రం, ఐ వోసి భవనం, ఏ సి పి భవనం , పాల్‌టెక్నిక్‌కాలేజి,గురుకుల పాఠశాల తో పాటు పట్టణంలో అనేక సంఘ భవనాలను కట్టించాము కాని వాటిని మీ అధికారంలోకి వచ్చి ప్రారంభోత్సవాలు చేసుకుని మేము అభివృద్ధిచేశామని గొప్పలు చేప్పడం ఎందుకని నిలదీశారు. గతంలో హుస్నాబాదుకు వచ్చిన అప్పటి టి పి సిసి అధ్యక్షుడు నేటి ముఖ్య మంత్రి రేవంతురెడ్డి గండిపెల్లి వచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మూడు నెల్లలో ప్రాజెక్టు పనులు చెస్తామన్న మాట ఎక్కడి ఏమైందని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు నులకు మీ నాయకుల అండతోనే బిఅర్ ఎస్ కు మంచి పేరు రావద్దనే అక్కసుతో కొంత మందితో జి ఎన్ టిలో కేసు లు వేయించి పనులకు అటంకం కల్పించింది మీరుకాదాని ప్రశ్నించారు. గౌరవెల్లి ప్రాజెక్టు భూ నిర్వశితలకు 30 లక్షలు ఇస్తామని 17లక్షలకు ఎందుకు పరిమితం చేశారని అరోపించారు. కాంగ్రేస్ అగ్రనేత అని చెప్పుకునే మీ ప్రియాంకతో మెడికల్ కాలెజి మంజూరు చెస్తామని చెప్పించిన మన మంత్రి మెడికల్ కాలేజి లేనప్పుడు పి జి కాలెజి ఏలా వస్తాదని అన్నారు. హుస్నాబాద్‌కు చుట్టు ఉన్న జిల్లాల్లో సిద్దిపేట, వరంగల్, కరీంనగర్ లో మెడికల్ కాలేజి ఉండగా హుస్నాబాద్‌కు ఏలా మెడికల్ కాలేజి ఇస్తారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మరిచి కబ్జాలకు కేరాఫ్ అడ్రస్‌గా హుస్నాబాద్‌ను మార్చరని అరోపించారు. నేడు పోలీస్ పోస్టింగ్‌లు, రేవెన్యూ బదిలీలు కావాలన్న పెద్దమొత్తంలో చేతుమారుతున్నని అదే నా పదవి కాలంలో ఏ ఒక్కరి నుండి పైసా తీసుకునట్లు అరోపనలు లేవని అరోపించారు. పని చేసి హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభజవృద్ధి చేసి మాపై విమర్శలు చేస్తే సూర్యని ఉమ్మి వేసినట్లుగా ఉంటదని అన్నారు. ఈ సమావేశంలో హన్మకొండ జిల్లా మా అద్యక్షుడు సుధీర్‌కుమార్, సిద్దిపేట జిల్లా జడ్పివైస్ చైర్మెన్ రాజారెడ్డి, మాజి జడ్పిటీసిలు,ఎంపిపిలు నాయకులు పాల్గోన్నారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ కమిషనర్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** ఇటీవల చార్జ్ తీసుకున్న జహీరాబద్ మున్సిపల్ కమీషనర్ సుబాష్‌రావు దేశ్ ముఖ్ మర్యాద పూర్వకంగా శనివారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యను మర్యాద పూర్వకంగా కలిసారు. పుష్పగుచ్చం అందజేసి తనను తాను పరిచయం చేసుకున్నారు. జహీరాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పని చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

- రాష్ట్ర సెట్వీన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి

-పార్లమెంట్ నేత ఉజ్వల్‌రెడ్డి,



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లాలోని ఝురాసంఘం మండలంలోని దేవరం పల్లి ,చీలపల్లి, గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శుక్రవారం రాష్ట్ర సెట్విన్ కార్పోరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నేత డాక్టర్ ఉజ్వల రెడ్డిలు పట్టాలను అందజేసారు. ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. దేవరం పల్లి గ్రామంలో సిద్ధం ఉజ్వల రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన బోర్‌ను రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డితో కలసి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ ఝురాసంఘం మండల అద్యక్షుడు హన్మంతరావు పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నానన్నారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంఫిణి చేస్తున్నామని గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా కింద 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం ,ఆరోగ్య శ్రీ పరిధి రూ. 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రూ. 500 లకు గ్యాస్ సిలిండర్ సన్నరకం బియ్యం సరపరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ, ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్, జహీరాబాద్ మండల అద్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ కేతిక దేవాలయం చైర్మేన్ మల్లన్న పాటిల్ మాజీ యూత్ జిల్లా అద్యక్షుడు ఉదయ్ శంకర్,పాటిల్ సంగమేశ్, శ్రీకాంత్‌రెడ్డి రంగా అరుణ్ కుమార్, అక్బర్ సదానేయల్ మల్లిఖార్జున్ నర్సింహా యాదవ్ ఇమామ్ పటేల్ ఝురాసంఘం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు లబ్దిదారులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఒకరు రిమాండ్..

**ప్రజాపక్షం/బెజ్జంకి:**దొంగతనం కేసులో ఒకరిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపినట్లు ఎస్ఐ తిరుపతి రెడ్డి శనివారం తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని గుండారం గ్రామంలో ఇటీవల జరుగుతున్న వరుస దొంగతనాల విషయంలో ఎస్ఐ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టగా ఆదే గ్రామానికి చెందిన వాసంపల్లి మధుసుధన్ రెడ్డి (20) అనుమానస్పదంగా కనిపించడంతో పట్టుకుని విచారించగా గ్రామంలోని రెండు ఇండ్లలో చోరికి పాల్పడినట్లు 2.5 తులాల బంగారం,67 తులాల వెండి వస్తువులను అపహరించి మండల కేంద్రంలోని ముత్తుట్ మిని లిమిటెడ్‌లో కుదువబెట్టి అట్టి డబ్బులతో కుటుంబ ఖర్చులకు,జల్సాలాకు ఖర్చు చేసినట్లు తెలిపాడు. అనతి కాలంలోనే రెండు కేసులను చేదించిన ఐడి టీం హెచ్‌సి.మీసాల రమేష్,కానిస్టేబుల్ యాదగిరిని సిద్దిపేట రూరల్ సిఐ,స్థానిక ఎస్ఐ అభినందించారు.

## 29న మంచిర్యాల జిల్లా కేంద్రంలో బిసి సదస్సు



ప్రజాపక్షం/జన్నారం:జూన్ 29న మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే బిసి సదస్సును విజయవంతం చేయాలని బిసి సంఘ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం జన్నారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో బిసి సంఘం నాయకుడు మూల భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ,ఈ సదస్సుకు మాజీ ఐఎఎస్ అధికారి, బిసి ఇంటెలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు చిరంజీవులు హాజరవుతారు. బిసి వర్గాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను సాధించి సర్పంచ్, ఎంపిటిసి, జడ్‌పిటిసి తదితర పదవులను దక్కించుకోవాలని అన్నారు. బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోదూరి చంద్రయ్య, కో కన్వీనర్ కదార్ల నరసయ్య, మంచిర్యాల జిల్లా బిసి కేయూపిఎస్ కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ, బాదంపల్లి మాజీ ఎంపిటిసి కాసెట్టి రాజన్న, జన్నారం మండల బిసి సంఘం అధ్యక్షుడు గూడ అశోక్, జన్నారం మండల అభివృద్ధి కమిటీ కన్వీనర్ శ్రీరాముల కొండయ్య, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం, బిసి పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న, బిసి సీనియర్ నాయకుడు భాస్కర్ రాజు, ఇప్ప చంద్రయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జులై 9న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె

### సిఐటియు జిల్లా అధ్యక్షుడు జె. రాజేందర్



ప్రజాపక్షం /వాంకిడి:జులై 9న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు జె. రాజేందర్ పిలుపునిచ్చారు. వాంకిడి మండలంలోని హమాలి వర్కర్స్ యూని యన్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు సునీల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిన బిజెపి ప్రభుత్వం వాటి అమలుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్స్ అమలయితే కార్మిక సంఘాల ఏర్పాటుపై నియంత్రణ వస్తుందని, కార్మిక హక్కులు హరించబడతాయని, జీతాల పెంపుదల కోసం జరిపే సమిష్టి బేరసారాల శక్తి బలహీనపడుతుందని తెలిపారు. అలాగే ఉద్యోగ భద్రత, ఉపాధిపై గ్యారంటీ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా పరిస్థితిని సమీక్షించిన కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు జులై 9న సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మేందర్, సుధాకర్, లాలు, ధవలత్,హమాలీ కార్మికు లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పన

### రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ అయేషా మస్రత్ ఖానం



ప్రజాపక్షం/ నస్పూర్ :ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ అయేషా మస్రత్ ఖానం అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా హరీష్ రాజ్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా సులేమాన్, టి.జి.ఎం.ఐ.డి.సి. ఈ.ఈ. నరసింహారావు లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పించాలని, త్వరలో విద్యాబోధన కొరకు ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవడంతో పాటు ఒప్పంద పద్ధతిన ఇతర పోస్టులలో సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న పోస్టులను అవసరం ఉన్న మేరకు భర్తీ చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ అనారోగ్య సమస్యలపై వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలో తలపెట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల, మాతాశిశు కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రి భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలో నిర్మాణం కొనసాగుతున్న మాతాశిశు ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి వార్డులు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

### ఆరోగ్య శాఖ అదనపు కార్యదర్శి అయేషా మస్రత్ ఖానమ్



ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన కోసం చర్యలు తీసుకుంటున్నామని ఆరోగ్య శాఖ అదనపు కార్యదర్శి అయేషా మస్రత్ ఖానమ్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేతో కలిసి అంకుశాపూర్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించిన ఆమె, గదులు, తరగతి గదులు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతులపై సమాచారాన్ని తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్, ఇతర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పూర్తిస్థాయిలో వసతులు కల్పిస్తున్నాం. త్వరలో బోధన ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించనున్నాం. ఒప్పంద పద్ధతిలో ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర సిబ్బందిని నియమించే ఏర్పాట్లు జరుగుతున్నాయి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాల భవన నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయని, విద్యార్థుల వసతి గృహాలు త్వరలో పూర్తవుతాయని తెలిపారు. ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తోందని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ, వైద్య కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాల భవన నిర్మాణం పూర్తిచేస్తాం. ఒకే ప్రాంగణంలో విద్యార్థులకు వసతి కల్పించేలా వసతి గృహ నిర్మాణాన్ని వేగవంతం చేస్తాం అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన వారు డయాలసిస్ కేంద్రం, ఇంటెన్సివ్ కేర్ యూనిట్ గదులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న గదుల పనులను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్యులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పేకాటలో ముగ్గురి అరెస్ట్, నలుగురు పరారీ



ప్రజాపక్షం / జన్నారం :జన్నారం మండలం చింతగూడ శివారులో పేకాట ఆడుతున్నారని తెలిసిన సమాచారం మేరకు పోలీస్ అధికారులు దాడి చేశారు. పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని జన్నారం ఎస్ఐ అనూష తెలిపారు. శనివారం సాయంత్రం చింతగూడ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే సమ్మదగిన సమాచారం ఆధారంగా ఎస్ఐ గొల్లపల్లి అనూష సిబ్బందితో వెళ్లి తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా, నలుగురు పరారయ్యారు. వారి వద్ద నుంచి రూ.10,600 నగదు, 52 పేక ముక్కలు సీజ్ చేసినట్లు తెలిపారు. తనిఖీల సమయంలో దండేపల్లి మండలానికి చెందిన మహేష్, రాజంపేటకు చెందిన మెంగని శేఖర్ అనే ఇద్దరు వ్యక్తులు వచ్చి పోలీసు విధులకు ఆటంకం కలిగించడంతోపాటు, భూతులు తిట్టి బెదిరించారని, వీరిద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనూష మాట్లాడుతూ, విధులకు ఆటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ గోపాల్, పోలీస్ సిబ్బంది రమేష్, రవీందర్, రాజేష్ పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు పాల్పడ్డ యువకుడి తల్లికి ఎమ్మెల్యే హరీష్ బాబు పరామర్శ

### లక్ష రూపాయల చెక్కు అందజేత

ప్రజాపక్షం /పెంచికల్‌పేట్ :యువత ఆత్మహత్యలు చేసుకోవద్దని, బంగారు భవిష్యత్తును నాశనం చేయకూడదని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు అన్నారు. పెంచికల్‌పేట్ మండలంలోని అగర్ గూడ గ్రామానికి చెందిన తుమ్మిడ రాజశేఖర్ నాలుగు రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి ఉసిగొల్పిన వ్యక్తిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. శనివారం ఎంఎల్ఎ హరీష్ బాబు అగర్ గూడకు వెళ్లి రాజశేఖర్ తల్లి తుమ్మిడ లక్ష్మిని పరామర్శించి, లక్ష రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ యువత మనోవేగాలతో అప్రూవిడతగా ఆత్మహత్యకు పాల్పడకుండా జీవితాన్ని ముందుకు నడిపించాలన్నారు. తల్లిదండ్రుల ఆశల్ని చిద్రం చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. పారాక్విట్ అనే గడ్డి మందు వినియోగంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, దుకాణాల్లో ఈ విష పదార్థం సులభంగా లభ్యమవుతోందని, దీన్ని తాగితే నూటికి నూరు శాతం మరణాలు సంభవిస్తున్నాయని చెప్పారు. దీనిని తాను అసెంబ్లీలో ప్రస్తావించానని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ గడ్డి మందును నిషేధించాలంటూ డిమాండ్ చేశానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కుకిడే రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

ప్రజాపక్షం /ఆసిఫాబాద్:జిల్లాలోని ఎంబిసి. నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి కోసం ఉచిత శిక్షణ కల్పించనున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సజీవన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వివిధ నైపుణ్యాలపై నాలుగు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నాం. శిక్షణకు అర్హులైన అభ్యర్థులు 21 నుండి 30 సంవత్సరాల వయస్సులో ఉండాలి. వారు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులు అయి ఉండాలని తెలిపారు. దరఖాస్తుతోపాటు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం (ఎంబిసి. 36 కులాలకే పరిమితం), ఆదాయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలన్నారు. అభ్యర్థులు జులై 12లోగా tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేయాలని, దరఖాస్తు ప్రింట్‌అవుట్‌తో పాటు అవసరమైన పత్రాలను జులై 14 సాయంత్రం 5 గంటలలోగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాల్సిందిగా సూచించారు. శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ట్రావెలింగ్ అలవెన్స్, భోజనం, వసతి సదుపాయం కల్పించనున్నామని తెలిపారు. జిల్లాలోని ఎంబిసినిరుద్యోగయువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన ఉపాధి అవకాశాలను సాధించాలన్నా రు.

## రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి



ప్రజాపక్షం/చింతలమానేపల్లి :ఖర్జెల్లి నుంచి గూడెం వరకు రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అనుచరులు డిమాండ్ చేశారు. శనివారం చింతలమానేపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, వారు మాట్లాడుతూ, గతంలో కొందరు నాయకులు లక్షల రూపాయలు ఖర్చు చేసి రోడ్డుకు శ్రమదానం చేశారని చెప్పారు. కానీ చిన్నపాటి వర్షానికే రోడ్ పూర్తిగా బురదమయమై ప్రయాణానికి అనర్హంగా మారిందని అన్నారు. ప్రస్తుతం బాధ్యతలో ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించకపోతే వారం రోజుల్లోనే మాజీ ఎంఎల్ఎ కోనేరు కోనప్ప సహాయంతో తామే రోడ్డు మరమ్మతులు చేపడతామని తెలిపారు. ఈ రోడ్డుపై నిత్యం వందల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయని, బురద కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు రానున్న రోజుల్లో ప్రజాప్రతినిధులకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి డుబ్బుల వెంకయ్య, మాజీ కో ఆప్షన్ మెంబర్ నాజీమ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ డోకే రాజన్న, మాజీ ఎంపిటిసిలు జాబరి రాజన్న, డోకే నారాయణ, రామగోని నీలాగౌడ్, డోకే శీను, ఫణీందర్, గట్ల శంకర్, కవ్వాల సాగర్, విగ్నేష్, రౌతు దేవాజీ, బోరె చిన్నన్న పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలి !

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిర్మల్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇ.సాలియా కోరారు.నిర్మల్ ప్రాంతం పరిధిలో వదులుగా ఉన్న తీగలు,ట్రాన్స్‌ఫార్మర్ల గద్దెలు, వంగిన స్తంబాలు వంటి ప్రమాదకర పరిస్థితులను గమనించిన వెంటనే సంబంధిత అధికారులుసెక్షన్ ఆఫీసర్ (అసిస్టెంట్ ఇంజనీర్ ఆపరేషన్) లేదా గ్రామ స్థాయిలో ఉండే లైన్ మెన్‌కు తెలియజేయాలని ఆయన సూచించారు.సున్నా ప్రమాదాలే లక్ష్యం! విద్యుత్ ప్రమాదాలను నివారించి,జీరో యాక్సిడెంట్ లక్ష్యంలో భాగస్వామ్యులు కావాలి అని సాలియా పిలుపునిచ్చారు.భారీ వర్షాలు,గాలి దుమారాల వల్ల విద్యుత్ తీగలు తెగిపడితే వెంటనే ఏఈలకు సమాచారం ఇవ్వాలని కోరారు.తడిగా ఉన్న స్తంభాలను ముట్టుకోకూడదని హెచ్చరించారు.ఇంటి వద్దద జాగ్రత్తలు..రైతులు అపరమత్తంగా ఉండాలి! విద్యుత్ ప్రమాదాల పట్ల అత్యంత జాగ్రతగా ఉండాలని సూచించిన సాలియా,ఇంటిలోకి వచ్చే సర్వీస్ వైర్లు ఎటువంటి అతుకులు లేకుండా,అలాగే ఇనుప రేకుల గుండా వెళ్లకుండా చూసుకోవాలని చెప్పారు. నాణ్యమైన వైరింగ్ వాడాలని,రైతులు స్విచ్ బోర్డులు/మోటార్ స్టార్టర్ల దగ్గర ఎర్తింగ్ వంటి భద్రతా ప్రమాణాలు పాటించాలని కోరారు. రైతులు,వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వయంగా కరెంట్ పనులు చేసుకోకూడదని తెలిపారు.సమస్యల కోసం 1912 కు కాల్ చేయండి! ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తినా, టిఎన్‌డిపిడిసిఎల్ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇ.సాలియా కోరారు.

## వంద రోజుల్లో 100 శాతం అక్షరాస్యత సాధించగలిగాం

### ఎస్‌సి కార్పొరేషన్ ఇడి దుర్గాప్రసాద్

**ప్రజాపక్షం /కాసిపేట:**వంద రోజుల్లో 100 శాతం అక్షరాస్యత సాధించడంలో కాసిపేట మండలం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని ఎస్‌సి కార్పొరేషన్ ఇడి చాతరాజుల దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కాసిపేట మండల కేంద్రంలోని ముత్యంపల్లి, ధర్మారావుపేట గ్రామ పంచాయతీల రైతు వేదికలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అక్షరాస్యత మూల్యాంకన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన మండలమైన కాసిపేటలో వంద రోజుల్లో 100 శాతం అక్షరాస్యత సాధించేందుకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రత్యేకంగా ముందడుగు వేశారు. ఈ విజయం మంచిర్యాల జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చిందని తెలిపారు. జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీరా పురుషోత్తమ్ నాయక్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండల యంత్రాంగం సహకారంతో 100 శాతం అక్షరాస్యతను సాధించగలిగామని, ఇందులో భాగంగా సహకరించిన గ్రామీణాభివృద్ధి, అంగన్వాడి, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, దేవాపూర్‌సి మెంట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. మండల తహసిల్దార్ , లీడ్ బ్యాంకు మేనేజర్ కె. తిరుపతి, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ , వ్యవసాయ అధికారి, ఏపిఎం,ఎంపీఈఓ ,డిఆర్పి పాల్గొన్నారు.

# ప్రేమిస్తున్నానని నమ్మించి, బెదిరించి యువతిపై లైంగిక దాడి

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ప్రేమ పేరుతో మోసం చేసి, ఆపై వీడియోలతో బెదిరించి ఓ యువతిపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడిన షేక్ ముజాహిద్(24) అనే యువకుడిపై ఎడపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదు దారులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితురాలు 2019లో నిజామాబాద్ లో తన చదువును నిలిపి వేసిందని, ఆమె తరచుగా ఎడపల్లిలోని తన అమ్మమ్మ ఇంటికి వెళ్లేదని తెలిపారు. అక్కడ తన చిన్న చెల్లెలితో కలిసి అనీషా టైలర్స్ వద్ద బట్టలు కట్టించుకోవడానికి వెళ్లేది. ఈ క్రమంలోనే టైలర్స్ మేనల్లుడు షేక్ ముజాహిద్ బాధితురాలితో పరిచయం పెంచుకొని తన ఫోన్ నంబర్ ఇచ్చాడు. సుమారు రెండు సంవత్సరాలుగా బాధితురాలు తన తల్లి ఫోన్ నంబర్ ఉపయోగించి ముజాహిద్‌తో మాట్లాడుతోందని తెలిపారు. ఈ క్రమంలో ముజాహిద్ బాధితురాలిని మాయమాటలతో బ్లాక్ మెయిల్ చేసేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. భయంతో బాధితురాలు అతనితో మాట్లాడటం కొనసాగించిందని, సుమారు రెండు సంవత్సరాల క్రితం, ముజాహిద్ తన పుట్టినరోజు వేడుక పేరుతో బాధితురాలిని ఎడపల్లి గ్రామంలోని తన గెస్ట్ హౌస్‌కు పిలిచాడని, అక్కడ తప్పుడు వాగ్దానాలతో ఆమెను మోసం చేసి శారీరకంగా లైంగికంగా వేధించాడని ఫిర్యాదులో తెలిపారు. అంతేగాకుండా, ఆ చర్యలకు సంబంధించిన వీడియోలను తన మొబైల్ ఫోన్‌లో రికార్డు చేసుకున్నాడు. ఆ తరువాత ముజాహిద్ ఆ వీడియోలను తన మొబైల్ ఫోన్‌లో రికార్డు చేసుకున్నాడు. ఆ తరువాత, ముజాహిద్ ఆ వీడియోలను ఉపయోగించి బాధితురాలిని పదేపదే బ్లాక్ మెయిల్ చేస్తూ తన డిమాండ్లకు అంగీకరించకపోతే వాటిని వైరల్ చేస్తానని బెదిరించాడు.ఈ విషయమై మే 28న ఫిర్యాదు దారులు తన కుమార్తెను అడుగగా, జరిగిన సంఘటనలన్నీ వివరించిందని తెలిపారు. అయితే, ముజాహిద్ వల్ల తమ కుటుంబానికి, కుమార్తెకు ప్రమాదం ఉందని, తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదును దాఖలు చేసినట్లు ఆమె తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేత

**ప్రజాపక్షం/బోధన్:**నిజామాబాద్ జిల్లా వర్ని మండలం జాకోరా గ్రామంలో ప్రమాదవశాత్తు మరణించిన బీఆర్ఎస్ కార్యకర్త ఏందుగుల దత్తు కుటుంబానికి రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ బాధ్యులు మాజీ మంత్రి బాల్కొండ శాసన సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం బీఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎంకె ముజిబొద్దీన్ ఆధ్వర్యంలో ఏందుగుల దత్తు భార్య ఏందుగుల లక్ష్మికి చెక్కు అందచేశారు. పార్టీ ఎల్లప్పుడు వారి కుటుంబానికి అండగా ఉంటుందని ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ముజిబోద్దీన్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యకర్తల కోసం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి రెండు లక్షల ప్రమాద బీమా ఎల్ఐసి చెల్లించారని నాడు తీసుకున్న సభ్యత్వం వల్లనే ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తలకు రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును అందచేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జుబేర్, వర్ని మాజీ కో ఆప్షన్ సభ్యులు ఏజాజ్, కామారెడ్డి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, జాకోరా గ్రామ అధ్యక్షులు గైని లక్ష్మ న్, నాయకులు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కడ్తా పేరుతో దోపిడి చేసి పంచుకున్నారు

### బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్

**ప్రజాపక్షం/మోర్తాడ్:**బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రశాంత్ రెడ్డి హాయంలో ప్రాథమిక సహకార సంఘాలన్నీ నిర్వీర్యమయ్యాయని, కడ్తా పేరుతో దోపిడి చేసి పంచుకున్నారని, రైతులకు అసౌకర్యం కలిగితే ఆ బాధ్యత ప్రశాంత్ రెడ్డిదేనని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్ ఆరోపించారు. శనివారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు నిర్వీర్యం అయిపోయాయని తెలిపారు. పది సంవత్సరాలు కడ్తా పేరుతో రైతులను దోచుకొని దాచుకున్నారని ఇప్పుడు ఏమీ తెలియని సుద్దపూసల్ల ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలోని సోసైటీలు సహకార బ్యాంకుకు పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్నాయని ఆ బకాయిలను ప్రశాంత్ రెడ్డి కట్టించాలని తెలిపారు. సహకార బ్యాంకుకు సోసైటీలు బకాయిలు ఉండటం ద్వారా ఇప్పుడు ఎరువుల కోసం డబ్బులు కట్టించినా ఆ పాత బకాయిలనే బ్యాంకు కట్ చేసుకుంటుందని, దీనంతటికి బాధ్యత ప్రశాంత్ రెడ్డిదేనని ఆయన తెలిపారు. ప్రభుత్వం కావాల్సినంత ఎరువులను సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉందని దాదాపు 13వేల టన్నుల యూరియా నిజామాబాద్‌లోని గోదాములలో సరఫరాకు సిద్ధంగా ఉందని సోసైటీలు బకాయిలు ఉన్నందున నిబంధనల ప్రకారం సహకార సంఘాలకు కావాల్సినంత ఎరువులు రావడం లేదని ఆయన తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 9సోసైటీలపై విచారణ జరుగుతుంటే కేవలం బాల్కొండ నియోజకవర్గంలోని అందులో ఎనిమిది సోసైటీలు ఉన్నాయని ఇది చాలా సిగ్గుచేటు అని ఆయన అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో ప్రశాంత్ రెడ్డి హయంలో పెద్ద ఎత్తున సోసైటీలలో అక్రమాలు జరిగాయన్న దానికి ఇది నిదర్శనమని తెలిపారు. ఎవరో చెబితే విచారణ జరగదని 2/3 మేజారిటీ సభ్యులు లేదా 20శాతం మంది విచారణ జరపాలని కోరితేనే విచారణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగానికి ఇందూర్ కేంద్ర బిందువు

### అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**వ్యవసాయ రంగానికి ఇందూరు జిల్లా కేంద్ర బిందువు కాబోతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం ఇందూరు నగరంలో పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందూరు పసుపు రైతుల దశాబ్దాల చిరకాల కోరిక పసుపు బోర్డును పట్టు వదలని విక్రమార్కుడిలా ఎంపీ ధర్మపురి అరవింద్ సాధించడం జరిగిందన్నారు. ఎంపీగా గెలిపిస్తే పసుపు బోర్డు తెస్తానని బాండ్ రాసిస్తే ప్రతిపక్షాలు అవహేళన చేశాయని కానీ ధర్మపురి అరవింద్ పసుపు బోర్డు సాధించడమే కాకుండా ఈ జిల్లా రైతుబిడ్డను చైర్మన్ చేసిన ఘనత మన ఎంపీకే దక్కుతుందన్నారు. పసుపు బోర్డు కేంద్రం ప్రకటించడం ఈ జిల్లా రైతు బిడ్డను చైర్మన్ చేయడం ఓర్వలేని ప్రతిపక్షాలు విషం చిమ్ముతున్నాయన్నారు. ఇందూరు కేంద్రంగా ఏర్పాటు చేసే పసుపు బోర్డు కార్యాలయం కారణంగా ఇందూరు వ్యవసాయ రంగానికి కేంద్ర బిందువుగా మారుతుందన్నారు. పసుపు బోర్డు ప్రకటించాక కార్యాలయం లేదని ప్రతిపక్షాలు అవహేళన చేశాయని ప్రతిపక్షాల కళ్లు చెదిరిపోయేలా కేంద్ర హోమంత్రి, రాజకీయ చాణిక్యులు, పసుపు బోర్డు ఇందూరుకు రావటంలో కీలకపాత్ర పోషించిన మంత్రి అమిత్‌షా చేతుల మీదుగా ఈనెల 29న ఆదివారం ఇందూరు జిల్లా కేంద్రంలో పసుపు బోర్డు కార్యాలయం ప్రారంబోత్సవం చేయటం జరుగుతుందన్నారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు మహ సమేళ్లన కార్యక్రమం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమానికి ఇందూరు జిల్లా ప్రజలందరూ ముఖ్యంగా రైతు సంక్షేమాన్ని కోరుకునే ప్రతిఒక్కరూ సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# బోధన్‌లో వైభవంగా జగన్నాథుని రథయాత్ర



**ప్రజాపక్షం/బోధన్:**జగన్నాథ రథోత్సవాలను పురస్కరించుకొని బోధన్ పట్టణంలోని శనివారం రాము ప్రభు ఆధ్వర్యంలో వైభవంగా జగన్నాథుని రథయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోనే హనుమాన్ ఆలయం వద్ద సుభద్ర జగన్నాథ బలబద్ర విగ్రహ ఉత్సవాలకి రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు. ఈ రథయాత్ర హనుమాన్ నుంచి ప్రారంభమై కొత్త బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తాలో మహిళలు కోలాటాలతో నృత్యాలు చేశారు. అనంతరం టిటిడి కళ్యాణ మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ పాతరోజులు వచ్చాయి

### మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల

**ప్రజాపక్షం/భీమ్‌గల్:**రేవంత్ రెడ్డి ,కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే తీసుకోస్తానన్న మార్పు ఇదేనెమో అని మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు.శనివారం నాడు ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామంలో రైతులు యూరియా కోరకు చెప్పులను వరుసలో ఉంచడాన్ని తీవ్రంగా ఖండించారు.మహిళ రైతులు యూరియా కోరకు పడిగాపులు కాస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగానే వరుసలలో చెప్పులు,పాసుబుక్‌లు పెట్టె రోజులు మళ్ళీ వచ్చాయని ఎద్దేవా చేశారు,కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతులు రాజులాగ వచ్చి యూరియాను తీసుకెల్లేవారని గుర్తు చేశారు.మళ్ళీ రైతులు కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని ఇప్పటికైన ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

# మున్సిపల్ కమిషనర్‌గా జాదవ్ కృష్ణ



**ప్రజాపక్షం/బోధన్:**నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ మున్సిపల్ కమీషనర్ గా జాదవ్ కృష్ణ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు ఉన్న మున్సిపల్ కమీషనర్ వెంకట నారాయణ రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నిర్మల్ జిల్లా ఖానాపూర్ నుంచి బదిలీపై వచ్చి మున్సిపల్ కమీషనర్ గా జాదవ్ కృష్ణ శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

# వేలాడుతున్న తీగలను సరి చేయాలి..



**ప్రజాపక్షం/నేరడిగొండ:**నేరడిగొండ మండలంలోని బోరిగం గ్రామానికి వెళ్లే దారిలో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయాలని మానవ హక్కుల కమిషన్ జిల్లా వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్,ఆధ్వర్యంలో శనివారం విద్యుత్ శాఖ ఏఈకి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితమే మండలంలోని లింగట్లలో ఒక వ్యక్తి విద్యుత్ షాక్‌తో చనిపోయిన సంఘటన అందరికీ తెలిసిందే మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ తీగలు వేలాడుతూన్నాయని ప్రమాదపు అంచున పడి ఉన్న తీగలను సరిచేయాలని తద్వారా ప్రజలకు రక్షణ కల్పించే వారవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాథోడ్ గులాబ్ సింగ్,జాదవ్ ప్రవీణ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.